నమస్తే తెలంగాణ

# మరో ఐదేళ్లు సేవచేసే భాగ్యం కల్పించండి

- కోట్లాది నిధులతో డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా..
- మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్‌ను నిలదీయండి
- బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్
- డోర్నకల్‌లో ఐదువేల మందితో భారీ ర్యాలీ

డోర్నకల్, నవంబర్ 23 : మరో ఐదేళ్లు సేవ చేసే భాగ్యం కల్పించాలని బీఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రజలను కోరారు. గురువారం ఆయన డోర్నకల్ మున్సిపాలిటీ, అమ్మపాలెం, బంజర, ఉయ్యాల వాడ, గుర్రాల కుంటతండా, రాముతండా, వెన్నారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డోర్నకల్‌ను మున్సిపాలిటీ చేసి రూ.60 కోట్ల నిధులు తీసుకొచ్చానన్నారు. మరిపెడ ప్రజాఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ డోర్నకల్‌కు డిగ్రీ కాలేజీ, వంద పడకల వైద్యశాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని, రూ. 2కోట్లతో దోబీఘాట్ కడుతున్నట్లు చెప్పారు. మంత్రి కేటీఆర్ ఇచ్చిన రూ.10కోట్లలో రూ. 3కోట్లతో ఆడిటోరియం నిర్మిస్తామన్నారు. యాదవులకు భవనం, ముస్లింలకు ఖబ్రస్థాన్, మందుల కులస్తులకు కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ.50 లక్షల చొప్పున కేటాయించామన్నారు. మున్సిపాలిటీలో తాగునీటి కోసం రూ. 25కోట్లు మంజురయ్యాయన్నారు. రోడ్లను అభివృద్ధి చేసిన తర్వాత భూములకు విలువ పెరిగిందన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రుణమాఫీ వంటి పథకాలతో పేదలకు ఎంతో మేలు జరిగిందన్నారు. అధికారంలోకి రాగానే తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్, సౌభా గ్య లక్ష్మి ద్వారా నెలకు రూ.3వేలు ఇస్తామన్నారు. రైతులకు 3గంటల కరెంటుచాలన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని రైతులు ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. నిత్యం ప్రజాసేవ చేస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

డోర్నకల్ మున్సిపాలిటీలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి యాదవ్‌నగర్, గాంధీసెంటర్, మెయిన్ రోడ్డు, రైల్వేస్టేషన్, సెకండ్ మెయిన్ రోడ్డు నుంచి మసీదు సెంటర్ వరకు సుమారు ఐదువేల మందితో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, మండల అధ్యక్షుడు నున్న రమణ, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్, ఎంపీపీ బాలూనాయక్, జడ్పీటీసీ పొడిశెట్టి కమలారామనాథం, కౌన్సిలర్లు కాలా సురేందర్‌కుమార్ జైన్, బోరగళ్ల శరత్ బాబు, కొండేటి హేమచంద్రశేఖర్, బాసిక అశోక్, కందుల అరుణ, ఫర్వీన్ సూల్తానా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షేక్‌అజిత్‌మియా, సర్పంచ్ సీతారామయ్య, ధరంసోత్ రాంబాయి, బోయినపల్లి వెంకన్న, బానోత్ జానకీవెంకట్రాం, ఎంపీటీసీలు నున్న మల్లికార్జున్, ధరంసోత్ పద్మ, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల సత్తిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సతీశ్ కుమార్, నాయకులు మాన్యు పాట్ని, కొత్త వీరన్న, కాలా మహేందర్ జైన్, మల్లం అనిల్, సకినాల వెంకన్న, కొత్త రాంబాబు, ధరావత్ కృష్ణ, బోడ హరిలాల్, సలీమ్, తేజావత్ రమేశ్, గౌస్ పాషా, రహీం, వెంకటేశ్ పాల్గొన్నారు.



కురవి : ఎన్‌సీడబ్ల్యూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగన్నగౌడ్‌కు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్



డోర్నకల్‌లో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ

### బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

కురవి, నవంబర్ 23 : నేషనల్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (ఎన్‌సీడబ్ల్యూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రస్తుత చింతపల్లి ఉపసర్పంచ్ జెర్రిపోతుల రంగన్నగౌడ్‌తోపాటు కొన్ని కుటుంబాలు చేసి బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే ధైర్యమని, వారే హైకమాండ్ అని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. రంగన్నతోపాటు చిర్ర వెంకటేశ్‌గౌడ్, దొంతగాని రామన్నగౌడ్, మధు, వెంకటనారాయణ, నెర్సు మల్లయ్య పార్టీలో చేరారు. రంగన్నగౌడ్ మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం పరితపించే బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, గుగులోత్ రవి, యతిరాజ్, బీకోజీ, బాలాజీ, నరహరి, చందూలాల్, జానీ, రవి, సతీశ్, బాలాజీ, రెడ్డి, రవి, ఎల్లయ్య, వెంకటేశ్, వెంకన్న, వీరన్న, హేమ పాల్గొన్నారు.

# తెలంగాణకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

- కాంగ్రెస్ గెలిచిన కర్ణాటక రాష్ట్రం ఆగమైంది..
- సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిండు
- అభివృద్ధిని చూసి ఓటు వేయండి..
- మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే..
- మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23 : దాదాపు 50ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసిందేమీ లేదని, ప్రజలు ఆలోచించి ఓటేవేయాలని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం ఆమె ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వ్యాపారులను ఆప్యాయంగా పలకరించి ఓట్లు అభ్యర్థించారు. ఛాయ్ దుకాణంలో నాయకులతో కలిసి టీ తాగారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గతంలో మానుకోట ఏ విధంగా ఉందో.. ప్రస్తుతం ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచించాలన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని విధాలా ముందుకెళ్తున్నదన్నారు. దశాబ్ద కాలం పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ పేదలకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంట్ కోతలతో అనేక ఇబ్బందులు పడ్డామని, ఏ ఇంట్లో చూసనా ఇన్వర్టర్ ఉండేదన్నారు. సీఎం కేసీఆర్ ఎస్సీ, ఎస్టీలకు ఉచిత కరెంట్ ఇస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రజలు రాహుల్, ప్రియాంకగాంధీని నమ్మి ఓటేస్తే కర్ణాటక నడిరోడ్డుపై పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అంటే ప్రజలకు నమ్మకం, ఎంతో విశ్వాసం ఉందన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నారని, పదేళ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ.200 ఉన్న పింఛన్‌ను కేసీఆర్ రూ.రెండు వేలకు పెంచారని అన్నారు. మెడికల్, ఇంజినీరింగ్, ఉద్యాన కళాశాలల రాకతో జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా రూపుదిద్దుకున్నదన్నారు. సుమారు రూ.200కోట్లతో పట్టణాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వంద పడకలున్న ఏరియా వైద్యశాలను నేడు 350 పడకలకు అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ నిధులు కేటాయించడం వల్లే ఇంత అభివృద్ధి జరిగిందన్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే రేషన్ ద్వారా సన్నబియ్యం, పేద మహిళల కోసం అనేక పథకాలు తీసుకొస్తామన్నారు. ఎన్నికలప్పుడే వచ్చే పార్టీలను నమ్మి మోసపోవద్దని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ పట్టణంలోని 20వ వార్డులో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు గుమ్మడి కాయలతో దిష్టితీస్తున్న మహిళలు

### వైఎస్సార్సీపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిక

నెల్లికుదురు, నవంబర్ 23 : బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి కష్టం రాకుండా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. నెల్లికుదురు మండలంలోని రత్తిరాంతండాకు చెందిన వైఎస్సార్సీపీ జిల్లా నాయకుడు గుగులోత్ రామునాయక్ గురువారం మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. ఆయను ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్తిరాంతండా సర్పంచ్ గుగులోత్ బిక్కూనాయక్, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బానోత్ భీముడు, మండల మీడియా ఇన్‌చార్జి ఎడ్ల మహేశ్, నాయకులు గుగులోత్ వెంకన్న, మాన్‌సింగ్ , తదితరులుపాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీ నాగమణికి కండువా కప్పుతున్న మంత్రి కేటీఆర్

### బీఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీ

గార్ల, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి గురువారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇల్లెందు నియోజకవర్గ అభ్యర్థి హరిప్రియను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆమె వెంట ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్ ఉన్నారు.



సీతారాంపురంలో వర్షంలోనే ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎర్రబెల్లి

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ పాలనలోనే ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, నవంబర్ 23 : గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామని, ఈ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి ప్రజలను కోరారు. గురువారం మండలంలోని రామరాజుపల్లి, నీర్మాల, సింగరాజుపల్లి, చౌడూరు, మాదాపురం, ధర్మగడ్డ తండా, ధరావత్ తండా, పెదమడూరు, సీతారాంపురం గ్రామాల్లో ఆయన రోడ్ షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలువగా ఘన స్వాగతం పలికారు. దయాకర్‌రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు అహంకారంతో మాట్లాడుతున్నారని, వారు అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ చాలని చెబుతున్న కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులతో నేను ఘన విజయం సాధిస్తానన్నారు. కాంగ్రెస్ ఖేల్‌ఖతం.. దుకాణం బంద్.. అన్నారు. మేకపోతు గాంభీర్యంతో రేవంత్‌రెడ్డి టీమ్ ఫోజులు కొడుతున్నదన్నారు. నా పై పోటీకి ఎవరూ ముందుకు రాకపోవడంతో అడ్రస్ లేని అమెరికా నుంచి వచ్చిన యువతిని బరిలో నిలిపారని ఎద్దేవా చేశారు. ‘మీ దయన్న 40 ఏండ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నడు.. అవినీతి నా ఇంటా వంటా లేదు. పాలకుర్తి ప్రజలు వరుసగా మూడు సార్లు గెలిపించారు.. ఈ సారి కూడా ఘన విజయం అందిస్తారు..’ అని ఎర్రబెల్లి అన్నారు. ఓడిపోతే అమెరికాకు ఉడాయించే వారికి ఓటేసేంత అమాయకులు ఈ ప్రాంత ప్రజలు కాదన్నారు. సీఎం కేసీఆర్ మంజూరు చేసిన 10 వేల ఇండ్లను మళ్లీ గెలిచాక అడిగిన ప్రతి కుటుంబానికి మంజూరు చేస్తానని, సొంత స్థలాల్లో నిర్మించుకోండని ఆయన సూచించారు. గ్రామాల్లో సమస్యగా ఉన్న కోతులను పట్టి అడవుల్లో వదిలేసే కార్యక్రమాన్ని చేపట్టామని, దీనిని త్వరలోనూ పూర్తి చేయిస్తామన్నారు.

**గ్రామాల్లో ఎర్రబెల్లికి అపూర్వ స్వాగతం**

ఎన్నికల ప్రచారానికి గ్రామాలకు వెళ్లిన ఎర్రబెల్లికి గ్రామాల్లో ప్రజలు నీరాజనాలు పలికారు. నీర్మాలలో వందలాది మంది రోడ్‌షోలో పాల్గొనడంతో గులాబీమయమైంది. సింగరాజుపల్లిని మండల కేంద్రం చేయాలని స్థానికులు కోరగా ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి, సొసైటీ చైర్మన్ లింగాల రమేశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్, చామల విక్రంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, బస్వ మల్లేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్ పాల్గొన్నారు.